బీజరూపస్థితి లేదా శక్తిశాలి స్మృతి యొక్క స్థితి తక్కువగా ఉంటుంది లేదా చాలా ధ్యాస పెట్టిన తర్వాత అనుభవం అవుతుంది అని కొందరు అనుకుంటున్నారు. దీనికి కారణం క్రితంసారి కూడా చెప్పాను, లీకేజ్ ఉంది. బుద్ధిని వ్యర్థం వైపుకి వెళ్ళిపోతుంది. అప్పుడప్పుడు వ్యర్థసంకల్పాలు, అప్పుడప్పుడు సాధారణ సంకల్పాలు వస్తాయి. ఏ పనైతే చేస్తున్నారో ఆ సంకల్పంలోనే బుద్ధి బిజీగా ఉంచటాన్ని సాధారణ సంకల్పం అని అంటారు. స్మృతి శక్తి లేదా మననశక్తి ఏదైతే ఉండాలో అది ఉండటంలేదు. ఈరోజు ఏ పాపకర్మ చేయలేదు, వ్యర్థంగా పోలేదు, ఎవరికి దు:ఖం ఇవ్వలేదు అని స్వయాన్ని సంతోషపరుచుకుంటున్నారు. కానీ సమర్ధ సంకల్పం, సమర్ధ స్థితి, శక్తిశాలి స్మృతి ఉందా? ఒకవేళ లేకపోతే దానిని సాధారణ సంకల్పం అంటారు. కర్మ చేసారు కానీ కర్మ మరియు యోగం రెండూ వెనువెంట లేవు అంటే కర్మకర్తగా అయ్యారు కానీ కర్మయోగిగా కాలేదు. అందువలన కర్మ చేస్తూ కూడా, మననశక్తి లేదా మగ్నస్థితి రెండింటిలో ఒక అనుభూతి అయినా సదా ఉండాలి. ఈ రెండు స్థితులు శక్తిశాలి సేవ చేయించడానికి ఆధారం. మననం చేసేవారు అభ్యాసం ఉన్న కారణంగా ఏ సమయంలో ఏ స్థితి కావాలంటే ఆ స్థితిని తయారుచేసుకోగలరు. బాబాతో లింక్ (సంబంధం) ఉండటం ద్వారా లీకేజ్ సమాప్తి అయిపోతుంది మరియు ఏ సమయంలో ఏ అనుభూతి కావాలంటే ఆ అనుభూతి అంటే బీజరూపిస్థితి లేదా ఫరిస్తారూపం ఇలా ఏది కావాలంటే అది సహజంగా అనుభవం చేసుకోగలరు ఎందుకంటే ఎప్పుడైతే జ్ఞానం యొక్క స్మృతి ఉంటుందో ఆ జ్ఞానస్మరణ ద్వారా జ్ఞానదాత యొక్క స్మృతి స్వతహాగానే ఉంటుంది. మననం ఎలా చేయాలో అర్ధమైందా? మననం గురించి తర్వాత చెప్తాను అని గతంలో అన్నాను కదా, కనుక ఈరోజు మననం యొక్క విధి వినిపించాను.మాయా విఘ్నాల నుండి సదా విజయీగా అయ్యేటందుకు, సదా సేవలో సఫలతను అనుభవం చేసుకునేటందుకు ఆధారం - మననశక్తి. అర్ధమైందా? మంచిది.

జ్ఞాన సాగరుని యొక్క జ్ఞానీఆత్మలైన పిల్లలందరికీ, సదా మననశక్తి ద్వారా సహజంగా మాయాజీత్‌గా అయ్యే శ్రేష్టాత్మలకు, సదా మననశక్తి యొక్క అభ్యాసాన్ని పెంచుకునేవారికి, మననం ద్వారా మగ్నస్థితిని అనుభవం చేసుకునేవారికి, సదా జ్ఞానరత్నాల విలువని తెలుసుకునేవారికి, సదా ప్రతి కర్మలో జ్ఞానశక్తిని కార్యంలో తీసుకువచ్చేవారికి, ఇలా సదా శ్రేష్టస్థితిలో ఉండే విశేషమైన లేదా అమూల్య రత్నాలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఉదాశీనత రావటానికి కారణం - చిన్న చిన్న అవాజ్ఞలు.....14-1-88

తన పిల్లల మనస్సు యొక్క పరిస్థితి విని సదా తేలికగా ఉండే యుక్తి చెప్తూ ఉన్నతోన్నతమైన బాబా అన్నారు :-

ఈరోజు బేహద్ ఉన్నతోన్నత బాబా, ఉన్నతోన్నతంగా తయారుచేసే తండ్రి తన నలువైపుల ఉన్న పిల్లలలో విశేషంగా ఆజ్ఞాకారి పిల్లలను చూస్తున్నారు. అందరు తమని తాము ఆజ్ఞాకారి పిల్లలుగా బావిస్తున్నారు కానీ నెంబర్‌వారీ. కొంతమంది సదా ఆజ్ఞాకారి మరియు కొంతమంది ఆజ్ఞాకారియే కానీ సదా కాదు. ఆజ్ఞాకారి అనే జాబితాలోకి అయితే పిల్లలందరు వచ్చేస్తారు కానీ తప్పకుండా తేడా ఉంటుంది. ఆజ్ఞ ఇచ్చే బాబా పిల్లలందరికీ ఒకే సమయంలో ఒకే ఆజ్ఞ ఇస్తున్నారు

Created by Universal Document Converter

వేర్వేరుగా, రకరకాల ఆజ్ఞలను ఇవ్వటం లేదు అయినప్పటికీ నెంబర్‌వారీ ఎందుకు అవుతున్నారు? ఎందుకంటే ఎవరైతే సదా ప్రతి సంకల్పం లేదా ప్రతి కర్మ చేస్తూ బాబా ఆజ్ఞ యొక్క సహజ స్మృతిస్వరూపంగా అవుతారో వారు స్వతహాగానే ప్రతి సంకల్పం, మాట మరియు కర్మలో ఆజ్ఞానుసారం నడుస్తారు మరియు ఎవరైతే స్మృతి స్వరూపంగా అవ్వరో వారికి మాటిమాటికి స్మృతి ఇప్పించవలసి వస్తుంది. అప్పుడప్పుడు స్మృతి కారణంగా ఆజ్ఞాకారి అయ్యి నడుస్తారు మరియు అప్పుడప్పుడు నడిచిన తర్వాత ఆజ్ఞని స్మృతి చేస్తారు. ఎందుకంటే ఆజ్ఞ యొక్క స్మృతిస్వరూపంగా లేరు. శ్రేష్ఠకర్మకు ఏదైతే ప్రత్యక్షఫలం లభిస్తుందో ఆ ప్రత్యక్షఫలం యొక్క అనుభూతి లేని కారణంగా కర్మ జరిగిపోయిన తర్వాత ఈ ఫలితం ఎందుకు వచ్చింది అని స్మృతి వస్తుంది. కర్మ అయిపోయిన తర్వాత పరిశీలించుకుంటున్నారు లేదా అనుకుంటున్నారు - బాబా యొక్క ఆజ్ఞ ఏది ఎలా ఉందో అలా నడవని కారణంగా ప్రత్యక్షఫలం యొక్క అనుభవం అవ్వలేదు అని. అంటే ఆజ్ఞ యొక్క స్మృతిస్వరూపంగా లేరు; కర్మ యొక్క ఫలాన్ని చూసి స్మృతి వచ్చింది. మొదటి నెంబర్ - సహజంగా, స్వతహాగా స్మృతిస్వరూప ఆజ్ఞాకారి మరియు రెండవ నెంబర్ - అప్పుడప్పుడు స్మృతితో కర్మ చేసేవారు మరియు అప్పుడప్పుడు కర్మ తర్వాత స్మృతిలోకి వచ్చేవారు. మూడవ నెంబర్ వారి విషయమే వదిలేయండి. రెండు మాలలు ఉన్నాయి. మొదటిది చిన్నమాల, రెండవది పెద్దమాల. మూడవవారి మాల లేనే లేదు. అందువలన ఇద్దరి విషయమే చెప్తున్నాను.

మొదటి నెంబర్ - ఆజ్ఞాకారి అంటే సదా అమృతవేళ నుండి రాత్రి వరకు రోజంతటి దినచర్య యొక్క ప్రతి కర్మలో ఆజ్ఞానుసారం నడుస్తారు కనుక ప్రతి కర్మలో శ్రమను అనుభవం చేసుకోరు; ఆజ్ఞాకారి అయినందుకు విశేష ఫలంగా బాబా ఆశీర్వాదాలను అనుభూతి చేసుకుంటారు. ఎందుకంటే ఆజ్ఞాకారిబిడ్డపై ప్రతి అడుగులో బాప్‌దాదా యొక్క హృదయపూర్వక ఆశీర్వాదాలు వెంట ఉంటాయి ఇలా మనస్సు యొక్క అశార్వాదాలు కారణంగా ప్రతి కర్మ ఫలదాయకంగా ఉంటుంది. ఎందుకంటే కర్మ అనేది బీజం; ఆ బీజం ద్వారా ఏదైతే ప్రాప్తిస్తుందో అది ఫలం. కనుక మొదటి నెంబర్ ఆజ్ఞాకారి ఆత్మ యొక్క ప్రతి కర్మ రూపి బీజం శక్తిశాలిగా ఉంటుంది కనుక ప్రతి కర్మకి సంతుష్టత మరియు సఫలత యొక్క ఫలం లభిస్తుంది. స్వయంతో స్వయం కూడా సంతుష్టం అవుతారు మరియు కర్మ యొక్క ఫలితంతో కూడా సంతుష్టం అవుతారు మరియు ఇతరాత్మల సంబంధ, సంపర్కాలతో కూడా సంతుష్టం అవుతారు. నెంబర్‌వన్ ఆజ్ఞాకారి ఆత్మలకు ఈ మూడు రకాల సంతుష్టత స్వతహాగా మరియు సహజంగా అనుభవం అవుతుంది. కొన్నిసార్లు కొంతమంది పిల్లలు; నేను చాలా బాగా విధిపూర్వకంగా కర్మ చేసాను అని స్వయంతో సంతుష్టం అవుతారు కానీ అక్కడ సఫలత అనే ఫలం స్వయం ఎంతగా కోరుకుంటారో అంత కనిపించదు అంటే అక్కడ స్వయం సంతుష్టంగా ఉంటారు, ఫలం ద్వారా కూడా సంతుష్టంగా ఉంటారు కానీ సంబంధ సంపర్కాల ద్వారా సంతుష్టత ఉండటం లేదు. అటువంటి వారిని మొదటి నెంబరు ఆజ్ఞాకారి అని అనరు. నెంబర్‌వన్ ఆజ్ఞాకారి అయిన వారు మూడు విషయాలలోను సంతుష్టతను అనుభవం చేసుకుంటారు.

వర్తమాన సమయాన్ని అనుసరించి కొంతమంది శ్రేష్ఠ ఆజ్ఞాకారి పిల్లల ద్వారా అప్పుడప్పుడు కొంతమంది ఆత్మలు స్వయాన్ని అసంతుష్టంగా కూడా అనుభవం చేసుకుంటున్నారు. అందరూ సంతుష్టం అయ్యే విధంగా ఎవరూ ఉండరు, ఎవరోఒకరు అసంతుష్టం అవుతారు అని

Created by Universal Document Converter

మీరు అనుకుంటారు. కానీ దానికి చాలా కారణాలు ఉంటాయి. 1. కారణాన్ని అర్థం చేసుకోని కారణంగా అపార్ధం చేసుకుంటారు. 2. తమ బుద్ధిని అనుసరించి పెద్దవారి నుండి కోరిక లేదా కామన చాలా పెట్టుకుంటారు కానీ ఆ కోరిక పూర్తి కానప్పుడు అసంతుష్టం అయిపోతారు. 3. కొంతమంది ఆత్మల వెనుకటి స్వభావ, సంస్కారాల కారణంగా మరియు కర్మలఖాతా కారణంగా కూడా సంతుష్టం అవ్వరు. దీని కారణంగా నెంబర్‌వన్ ఆజ్ఞాకారి ఆత్మ లేదా శ్రేష్టాత్మల ద్వారా సంతుష్టత లభించకపోవటం అనేది ఉండదు కానీ తమ కారణాలతో తామే అసంతుష్టంగా ఉంటారు. అందువలన ప్రతి ఒక్కరితో ఎవరో ఒకరు అసంతుష్టంగా ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ దీనిలో కూడా చాలావరకు 95% సంతుష్టంగా ఉంటారు. 5% అసంతుష్టత కనిపిస్తుంది. నెంబర్‌వన్ ఆజ్ఞాకారి ఆత్మ చాలావరకు మూడు రూపాలతో సంతుష్టతను అనుభవం చేసుకుంటారు మరియు సదా ఆజ్ఞానుసారంగా శ్రేష్టకర్మ చేస్తారు కనుక ప్రతి కర్మ చేసిన తర్వాత సంతుష్టంగా ఉంటారు కనుక సరిగ్గా చేశానా? లేదా? అని ఆ కర్మ మాటిమాటికి బుద్ధిని, మనస్సుని విచలితం చేయదు. రెండవ నెంబర్ వారికి కర్మ చేసిన తర్వాత కొన్నిసార్లు సరిగ్గా చేశానో, లేదో అని మనస్సులో సంకల్పాలు నడుస్తాయి. దీనినే మీరు మీ భాషలో మంచిగా చేయలేదని మనస్సు తినేస్తుంది అని అంటారు. నెంబర్‌వన్ ఆజ్ఞాకారి ఆత్మకు ఎప్పుడు మనస్సు తినదు, ఆజ్ఞానుసారం నడుస్తారు కనుక సదా తేలికగా ఉంటుంది. ఎందుకంటే కర్మబంధన యొక్క బరువు ఉండదు. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - 1. కర్మ సంబంధంలోకి రావటం 2. కర్మబంధనకు వశం అయ్యి కర్మ చేయటం. నెంబర్‌వన్ ఆత్మ కర్మ సంబంధంలోకి వస్తుంది కనుక సదా తేలికగా ఉంటుంది. నెంబర్‌వన్ ఆత్మకు ప్రతి కర్మలో బాప్‌దాదా ద్వారా విశేష ఆశీర్వాదాలు ప్రాప్తిస్తాయి అందువలన ప్రతి కర్మ చేస్తూ ఆశీర్వాదాల ఫలస్వరూపంగా సదా ఆంతరంగిక ఆత్మికశక్తిని అనుభవం చేసుకుంటుంది. సదా అతీంద్రియసుఖం యొక్క అనుభవం చేసుకుంటుంది. సదా స్వయాన్ని నిండుగా అంటే సంపన్నంగా అనుభవం చేసుకుంటుంది.

అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు బాబా ముందు తమ మనస్సు యొక్క పరిస్థితిని వినిపిస్తూ ఏమంటున్నారంటే - ఎందుకో తెలియదు, ఈరోజు ఎందుకో ఖాళీగా అనిపిస్తుంది, ఏ విషయం కూడా జరగలేదు కానీ సంపన్నత లేదా సుఖం యొక్క అనుభూతి ఉండటం లేదు అని. కొన్నిసార్లు ఆ సమయంలో ఏ వ్యతిరేక కార్యం లేదా చిన్న చిన్న పొరపాటు కూడా జరగటం లేదు కానీ నడుస్తూ, నడుస్తూ అమాయకత్వం లేదా సోమరితనంతో సమయానుసారం ఆజ్ఞానుసారం కర్మ చేయటంలేదు. గత సమయంలో చేసిన అవాజ్ఞ యొక్క భారం ఏదో సమయంలో తన వైపుకి లాక్కుంటుంది. ఎలా అయితే వెనుకటి జన్మల యొక్క కఠిన సంస్కారాలు, స్వభావాలు అనుకోనప్పటికీ ఆర్షించుకుంటాయి కదా అదేవిధంగా ఏదో సమయంలో చేసిన అవాజ్ఞల భారం అప్పుడప్పుడు తన వైపు ఆకర్షించుకుంటుంది. అది వెనుకటి కర్మలఖాతా, ఇది వర్తమాన జీవితం యొక్క ఖాతా. ఎందుకంటే వెనుకటి కర్మలఖాతా అయినా, ఈ జన్మ యొక్క ఖాతా అయినా ఏ ఖాతా అయినా కానీ సంలగ్నత యొక్క అగ్ని స్వరూప స్థితి లేకుండా భస్మం అవ్వదు. సదా అగ్నిస్వరూప స్థితి అంటే శక్తిశాలి స్మృతి యొక్క స్థితి, బీజరూప స్థితి, లైట్‌హౌస్, మైట్‌హౌస్ స్థితి సదా లేని కారణంగా కర్మలఖాతాను భస్మం చేసుకోలేకపోతున్నారు. అందువలన అలా మిగిలిపోయిన ఖాతా తన వైపు ఆకర్షించుకుంటుంది. ఆ సమయంలో ఏ పొరపాటు చేయటంలేదు

Created by Universal Document Converter

కానీ వెనుకటి భారం బుద్ధిని, మనస్సుని క్రిందికి తీసుకువచ్చేస్తుంది. అందువలనే ఏమైందో తెలియదు అని అనుకుంటారు. అప్పుడప్పుడు స్మృతిలో, సేవలో మనస్సు వెళ్ళదు లేదా అప్పుడప్పుడు ఉదాశీనత యొక్క అల ఉంటుంది. ఒకటి – జ్ఞానం ద్వారా శాంతిని అనుభవం చేసుకోవటం, రెండు – సంతోషం లేకుండా, ఆనందం లేకుండా మౌనంగా ఉండటం, ఇటువంటి శాంతిలో ఏ రసం ఉండదు. ఎక్కడికైనా ఒంటరిగా వెళ్ళిపోవాలి, కూర్చోవాలి అని మనస్సుకి అనిపిస్తుంది. ఇవన్నీ ఏదోక అవాజ్ఞకు గుర్తులు. కర్మభారం లాగుతుంది.

అవాజ్ఞ అంటే 1. పాపకర్మ చేయటం లేదా ఏదోక పెద్ద పొరపాటు చేయటం మరియు 2. చిన్న, చిన్న అవాజ్ఞలు కూడా ఉంటాయి. ఉదాహరణకి బాబా యొక్క ఆజ్ఞ – అమృతవేళ శక్తిశాలి స్మృతిలో ఉండండి. కానీ అమృతవేళ ఒకవేళ ఈ ఆజ్ఞానుసారం నడవకపోతే వారిని ఏమంటారు? ఆజ్ఞాకారి అంటారా లేదా అవాజ్ఞ అని అంటారా? ప్రతి కర్మ కర్మయోగి అయ్యి చేయండి, నిమిత్తభావంతో చేయండి, నిర్మాణంగా చేయండి ఇవి ఆజ్ఞలు. ఇలా చాలా పెద్ద జాబితా ఉంటుంది కానీ ఉదాహరణగా చెప్తున్నాను – దృష్టి, వృత్తి అన్నింటికీ ఆజ్ఞ ఉంది. ఈ అన్ని ఆజ్ఞలలో ఏ ఆజ్ఞనైనా విధిపూర్వకంగా పాలన చేయకపోతే వాటినే చిన్న చిన్న అవాజ్ఞలు అని అంటారు. ఈ ఖాతా ఇలా జమ అవుతూ ఉంటే అది తప్పక తన వైపు అకర్షించుకుంటుంది కదా! అందువలనే ఎంత ఉండాలో అంత ఉండటంలేదు అంటున్నారు. బాగా నడుస్తున్నారా అని అడిగితే అందరు అవును అనే అంటారు. మరలా ఎంత ఉండాలో అంత ఉందా అని అడిగితే ఆలోచిస్తారు. ఇన్ని సైగలు లభిస్తున్నా, జ్ఞానసాగరులుగా ఉన్నప్పటికి ఎంత ఉండాలో అంత ఉండటం లేదు; కారణం ఏమిటి? వెనుకటి లేదా వర్తమానం యొక్క భారం డబల్‌లైట్‌గా అవ్వనివ్వటంలేదు. అప్పుడప్పుడు డబల్‌లైట్‌గా అవుతున్నారు, అప్పుడప్పుడు భారం క్రిందికి తీసుకువచ్చేస్తుంది. సదా అతీంద్రియసుఖం లేదా సంతోషంతో నిండిన శాంతి అనుభవం చేసుకోవటంలేదు. బాప్‌దాదాకి ఆజ్ఞాకారి అవ్వటం ద్వారా విశేష ఆశీర్వాదాల సహాయం యొక్క ప్రాప్తి అనుభవం అవ్వటంలేదు. అందువలన ఒకానొక సమయంలో సహజం అనిపిస్తుంది, ఒకానొక సమయంలో శ్రమ అనిపిస్తుంది. నెంబర్‌వన్ ఆజ్ఞాకారుల గుర్తులు స్పష్టంగా విన్నారు. ఇక రెండవనెంబర్ ఎవరు? ఎవరిలో అయితే ఈ విశేషతలు లోపంగా ఉంటాయో వారే రెండవనెంబర్ మరియు రెండవ నెంబర్ మాలలోని వారు అయిపోతారు. మొదటి మాలలోకి రావాలి కదా? కష్టమేమి లేదు. ప్రతి అడుగుకి ఆజ్ఞ స్పష్టంగా ఉంది. దాని ప్రకారం నడవటం సహజం అవుతుందా లేదా కష్టమనిపిస్తుందా? ఆజ్ఞయే బాబా యొక్క అడుగు. అడుగుపై అడుగు వేయటం సహజమే కదా! అలాగే అందరు సత్యమైన సీతలు, ప్రేయసిలు. ప్రేయసులు అడుగుపై అడుగు వేస్తారు కదా? ఇది విధి కదా! కనుక కష్టమేముంది! పిల్లవాని సంబంధంతో కూడా చూడండి – బిడ్డ అంటే తండ్రి యొక్క అడుగుపై అడుగు వేయాలి. బాబా ఏది చెప్తే అలా చేసారు. తండ్రి చెప్పటం మరియు పిల్లలు చేయటం వీరినే నెంబర్‌వన్ ఆజ్ఞాకారి అని అంటారు. కనుక పరిశీలించుకోండి మరియు పరివర్తన చేసుకోండి. మంచిది!

**నలువైపుల ఉన్న సర్వ అజ్ఞాకారి శ్రేష్ఠాత్మలకు, సదా బాబా ద్వారా లభించిన ఆశీర్వాదాల అనుభవం చేసుకునే విశేషాత్మలకు, సదా ప్రతి కర్మలో సంతుష్టత, సఫలత అనుభవం చేసుకునే మహానాత్మలకు, సదా అడుగుపై అడుగు వేసే ఆజ్ఞాకారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter